- ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు 6 నెలలు పొడిగింపు
- కెనడా ఆదేశం.. భారత విద్యార్థుల్లో భయం
- పారాసిటమాల్‌తో వృద్ధుల గుండె, కిడ్నీలకు చేటు!
- అడవికోడి విందు వివాదంలో హిమాచల్ సీఎం
- తాకట్టు లేకుండా రైతులకు 2 లక్షల రుణం

......లోపలి పేజీల్లో..



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


ఆదివారం SUNDAY 15.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 190 ‖ వెల (Price) రూ.8.00

పౌర్ణమి

ఆదివారం, సూర్యోదయం: 6-38, సూర్యాస్తమయం: 5-44. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం తిథి: పౌర్ణమి పగలు 2-31 వరకు. నక్షత్రం: మృగశిర రాత్రి 2-19 వరకు. వర్జ్యం: ఉదయం 9-09 నుంచి ఉదయం 10-39 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-20 నుంచి సాయంత్రం 5-43 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-14 నుంచి సాయంత్రం 4-58 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-06 నుంచి రాత్రి 7-36 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

దయ్యాలే వేదాలు వల్లిస్తే.. అది కాంగ్రెస్!
హంతకుడే సంతాపం తెలిపితే.. అది కాంగ్రెస్!
కాలరాసినవాడే కాలరెగరేస్తే.. అది కాంగ్రెస్!

ఆరు దశాబ్దాల తమ ఏలుబడిలో తెలంగాణను అంధకారంలోకి నెట్టేసిన పార్టీ.. పదేండ్లలో రాష్ట్రం ధ్వంసమైపోయిందంటూ చేసిన గాయిగత్తర ప్రచారమూ అలాంటిదే. అబద్ధాలను పదే పదే వల్లెవేస్తే.. జరిగిన అభివృద్ధి అదృశ్యమవుతుందా? వాస్తవాలను దాచేస్తే.. అక్షరసత్యాలు అంతర్ధానమవుతాయా? కాంగ్రెస్ అంటేనే నోటికి మూతలు! కండ్లకు గంతలు!

"కేసీఆర్ పాలనలో అన్ని రంగాలు ధ్వంసమయ్యాయి!.. అభివృద్ధి కుంటుపడింది!.. ఆర్థిక విధ్వంసం జరిగింది!.. పదేండ్లలో తెలంగాణ వందేండ్లు వెనక్కి వెళ్లింది!.. ఏ వర్గానికీ సంక్షేమ ఫలాలు అందలేదు!.. అప్పు తెచ్చి చేసిన ప్రగతి ఆనవాళ్లు కూడా లేవు!"..

ఇదీ కాంగ్రెస్ సాగించిన దుష్ప్రచారం. 70 ఏండ్ల ఉమ్మడి పాలన స్వర్ణయుగమైనట్టు.. ధర్మప్రభువుల్లాంటి సమైక్య పాలకుల దయార్ద్ర హృదయాలతో ఈ ప్రాంతం అత్యద్భుతంగా అభివృద్ధి చెందినట్టు.. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వచ్చారు. ఆ ప్రగతినేదో కేసీఆర్ పదేండ్లలో సర్వనాశనం చేసినట్టు.. అప్పటిదాకా ఆకాశమంత ఎత్తులో ఉన్న తెలంగాణ అభివృద్ధిని ఆయనేదో పాతాళానికి పడదోసినట్టు.. చిత్రీకరించారు. అదే నిజమన్నట్టు పదే పదే మాట్లాడారు. వందిమాగధులతో కలిసి వార్‌రూముల్లోంచి అబద్ధాలను ప్రచారంలో పెట్టారు. ఊరూరా ఊదరగొట్టారు.

అద్భుత వేగంతో పరిగెడుతున్న తెలంగాణ అభివృద్ధి కనపడకుండా అరచేతిని కంటికి అడ్డుపెట్టే ప్రయత్నం చేశారు. బలహీన మనస్కులైన కొందరు ఓటర్లు ఆ భ్రమల్లో మునిగారు. చంద్రుడిని వదిలేసి.. చెంబు సొట్టను చూశారు.

అధికార యావలో కాంగ్రెస్ నాయకులు సాగించిన తప్పుడు ప్రచారం.. అధికారిక సౌధాల్లో కూర్చున్నా ఆపలేదు. అప్పులను పెద్దదిగా చూపినట్టే.. అభివృద్ధిని చిన్నగా చూపించేందుకు ప్రయత్నించారు. కానీ, ఎన్నిరంగులద్దినా అబద్ధం అబద్ధమే. ఏ మెరుపుల్లేకపోయినా అభివృద్ధి అభివృద్ధే. ఇదే విషయాన్ని కుండబద్దలు కొట్టింది రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా. తెలంగాణ ఆర్థికంగా ఆకాశమెత్తు ఎదిగిన వైనాన్ని తన తాజా నివేదికలో వివరించింది. కాంగ్రెస్ ఇన్నాళ్లు సాగించిన దుష్ప్రచారాన్ని తుత్తునియలు చేసింది.

**125%** వాణిజ్య కార్యకలాపాల విస్తృతి ఫలితంగా ఐదేండ్లలోనే తెలంగాణ నమోదు చేసిన జీఎస్టీ వృద్ధిరేటు

**2.9%** దేశ జనాభాలో తెలంగాణ వాటా

దేశ జీడీపీలో మన వాటా **5%**

తెలంగాణలో ఒక వ్యక్తి సంపాదన బీహార్‌లో ఆరుగురి సంపాదనతో సమానం **6**




ఆర్బీఐ ముద్ర

## పదేండ్ల విధ్వంసం కాదు..

# వందేండ్ల అభివృద్ధి!

### కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేసిన ఆర్బీఐ నివేదిక

- కేసీఆర్ పాలనలో ఆర్థిక వృద్ధిపై బురదచల్లిన కాంగ్రెస్
- పదేండ్లలో రాకెట్ వేగంతో అభివృద్ధిని సాధించిన తెలంగాణ
- తలసరి ఆదాయంలో దేశంలోనే మొదటిస్థానంలో నిలిచిన రాష్ట్రం
- దేశ 'తలసరి' కన్నా తెలంగాణ పౌరుల సంపాదన లక్షన్నర ఎక్కువ
- అన్ని రంగాల సమ్మిళిత వృద్ధితో 249 శాతం పెరిగిన జీఎస్డీపీ
- మూడింతలైన బడ్జెట్.. ఐదేండ్లలోనే జీఎస్టీ రాబడి 125 శాతం వృద్ధి
- కుండబద్దలు కొట్టిన ఆర్బీఐ 'హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్' నివేదిక
- కేసీఆర్ దార్శనికత, ప్రణాళికలతో ఆర్థిక పాఠంగా మారిన ప్రగతి
- ఆర్థిక క్రమశిక్షణతో కరోనా కల్లోలంలోనూ నిలకడగా వృద్ధిరేటు
- తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ మేధావులూ.. ఇప్పుడేమంటారు?

పదేండ్లలో తెలంగాణలో అన్ని రంగాల సమ్మిళిత వృద్ధితో **249%** పెరిగిన జీఎస్డీపీ

జీఎస్డీపీ అంటే స్థూల రాష్ట్ర జాతీయోత్పత్తి. అది అన్నిరంగాల అభివృద్ధి సారాంశం, సమాహారం. అది సమ్మిళిత, సమగ్ర ప్రగతికి సూచిక. జీఎస్డీపీలో అగ్రభాగాన ఉండటమంటే.. అప్రతిహత సర్వతోముఖాభివృద్ధి సాధించడమే. తెలంగాణ ఏర్పడినప్పుడు తలసరి ఆదాయం రూ. 1,03,889 ఉండగా.. పదేండ్లలో మూడున్నర రెట్లు పెరిగి రూ.3,56,564కు చేరిందని తేల్చింది ఆర్బీఐ. 14వ స్థానంలో ఉన్న రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానానికి ఎగబాకింది. ఇదేనా కేసీఆర్ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం? 2014లో రూ. 4.3 లక్షల కోట్లుగా ఉన్న తెలంగాణ జీఎస్డీపీ రూ.15.01 లక్షల కోట్లకు పెరిగింది. పదేండ్లలో 249 శాతం పెరుగుదలను.. అభివృద్ధి కుంటుపడటం, ఆర్థికవృద్ధి సన్నగిల్లడం అంటారా? దేశ పౌరుల సగటు ఆదాయం కన్నా.. తెలంగాణ పౌరుడి తలసరి ఆదాయం లక్షన్నర ఎక్కువేనన్నది ఆర్బీఐ మాట. కేసీఆర్ పాలనలో రాష్ట్రం దివాలా తీసింది ఇలాగేనా?

ఇన్నాళ్లూ తప్పుడు లెక్కలు చెప్పిన గాంధీభవన్ ఆర్థికవేత్తలు ఇప్పుడేమంటారు?

తలాతోకా లేకుండా ఆరోపణలు చేసిన ఖద్దరు గోబెల్స్ ఇప్పుడేం చెప్తారు?

› 2

---

• నందిని సిధారెడ్డి నిబద్ధతకు ప్రశంస



## నిలువెత్తు ఆత్మగౌరవం సిధారెడ్డి

- పారితోషికం, ఇంటి జాగను తిరస్కరించడం తెలంగాణ అస్తిత్వ పరిరక్షణలో మైలురాయి › 3
- బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

• గురుకుల విద్యార్థినికి పరామర్శ



## 49 మంది పిల్లలను బలిగొన్న సర్కార్

తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు యత్నం..సస్పెండ్ చేయాల్సింది సీఎం రేవంత్‌రెడ్డినే..

నాటి కేసీఆర్ హయాంలో సంక్షేమ పాలన.. నేటి కాంగ్రెస్ సర్కారుది సంక్షోభ పాలన › 5

ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ ధ్వజం.. నిమ్స్‌లో విద్యార్థిని లీలావతికి పరామర్శ

## రేపు పార్లమెంట్‌లో జమిలి బిల్లు

- రెండు బిల్లులను సభ ముందుంచనున్న కేంద్రం
- ఇప్పటికే బిల్లు ప్రతులు ఎంపీలకు అందజేత › 7
- జమిలి అభివృద్ధికి ఆటంకమని విపక్షాల విమర్శ

## అప్పులపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం



- బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెచ్చిన రుణం 3 లక్షల కోట్లే
- హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ అసత్య ఆరోపణలు
- సీఎం రేవంత్‌రెడ్డిది అనుభవరాహిత్యం
- మండలి ప్రతిపక్ష నేత సిరికొండ › 3






## నేడు, రేపు గ్రూప్-2 పరీక్షలు

- 1,368 పరీక్షాకేంద్రాల ఏర్పాటు
- 5.51లక్షల అభ్యర్థులు దరఖాస్తు
- 77% హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ › 12

## కేసీఆర్ హయాంలోనే కురుమ భవన్

- 2017లోనే కోకాపేటలో ఐదెకరాల స్థలం
- రూ.5 కోట్లతో అన్ని హంగులతో భవనం
- రేవంత్ పాలనలో ప్రహరీ నిర్మాణం

ఇప్పుడు దానిని ప్రారంభించి తమ ఘనతగా చెప్పుకోవడంపై కురుమల విస్మయం

› 6


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 85 | Ex Farm Live Bird kg 101 | Dressed with Skin kg 178 |
| | Retail Live Bird kg 123 | Skin Less kg 203 |

Conditions Apply

Issued in the interest of consumers




రేపు ట్రాక్టర్ మార్చ్..

18న పంజాబ్‌లో రైతుల రైల్ రోకో

## రైతులపైకి టియర్‌గ్యాస్!

రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించారన్న కర్షకులు.. ఢిల్లీ యాత్ర నిలిపివేసిన రైతు సంఘాల వేదిక › 7

రైతుల సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించడంలో ప్రతిపక్షాలు విఫలమయ్యాయని విమర్శ

## ఇద్దరు రైతుల బలవన్మరణం

అప్పులు భారంగా మారడంతో పురుగుమందు తాగి ఆత్మహత్య › 10

ఖమ్మం,హన్మకొండలో విషాదం

## 'అడ్వాన్స్' బాదుడు!

- సెస్ పరిధిలో 16 నెలల మొత్తం ఒకేసారి చెల్లించాలని హుకుం › 8
- 3 హెచ్‌పీని 5 హెచ్‌పీగా మార్చి వసూలు
- సెస్ తీరుపై రైతుల మండిపాటు

## సీఎంవోలో నువ్వా.. నేనా!?

- ఇద్దరు అధికారుల తీరుతో తలపట్టుకుంటున్న ఐఏఎస్‌లు
- నోట్ ఫైల్, సంతకం లేకుండా ఒక్క ఫైల్ ముట్టని అధికారి
- ఆమె 'డిస్కషన్' అని రాస్తే హడలిపోతున్న బ్యూరోక్రాట్లు
- ఇద్దరి ప్రవర్తనతో పెండింగ్‌లో మగ్గుతున్న వందలకొద్దీ ఫైళ్లు

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సచివాలయంలో ఇద్దరు అతి కీలక అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో సీనియర్ ఐఏఎస్‌లు ఇబ్బంది పడుతున్నారా? ఒక అధికారిణి తనకు ఇష్టం లేని అధికారులు పంపిస్తున్న ఫైళ్ల మీద 'డిస్కషన్' అని రాసి వేధిస్తున్నారా? సీఎంవోలోని మరో కీలక అధికారేమో నోట్‌ఫైల్ పెడితేనే ఫైల్ చూస్తా అంటున్నారా? వీరిద్దరి ప్రవర్తనతో ఫైళ్లు ముందుకు కదలడం లేదా? సచివాలయంలో ఉద్యోగులందరూ ఇవే అంశాల మీద చర్చించుకుంటున్నారు. పరిపాలనకు కేంద్రబిందువైన › 6వ పేజీలో